# విశ్వరూప దర్శనం - *ఒక కళాకారుని మనోముద్ర*

## కళా మాధ్యమం

భగవద్గీతలోని ఈ భాగం టెర్రకోటాలో రూపొందించ బడింది.

## టెర్రకోటా అంటే ఏమిటి?

మామూలు మట్టిని కాలిస్తే దాని రంగు, రంధ్రాలు, గట్టిదనం మారిపోతాయి. ఇలా కాల్చిన అన్ని రకాల మట్టిని టెర్రకోటా అంటారు. అది లేత కాషాయం మొదలు ఎరుపు దాకా రంగు ఉంటుంది. సాధారణంగా దాన్ని మెరుగు పెట్టకుండానే వదిలేస్తారు.

## బెంగాల్‌లో టెర్రకోటా అభివృద్ధి

భారత ఉపఖండంలో టెర్రకోటా చరిత్ర క్రీ.పూ. 4000-3000 నాటిది. హరప్పా మొహెంజోదరో శిథిలాలలో, బెంగాల్‌లోని సుందర్‌బన్స్ ప్రాంతంలోని చంద్రకేతుగఢ్‌లోనూ నాటి కాల్చిన మట్టి పాత్రలు బయటపడ్డాయి.

ఈ కళ బెంగాల్ సాంప్రదాయిక కళలలో ప్రత్యేకతను సంతరించుకున్నది. ఆ ప్రాంతపు కళా వారసత్వానికిది సాటిలేని నమూనాగా నిలిచింది.

16వ శతాబ్ధిలో వైష్ణవమతం బలంగా వ్యాపించినప్పుడు, బెంగాల్‌లో వెలసిన అన్ని దేవాలయాలలోనూ, ముఖ్యంగా విష్ణుపూర్, బంకూరా ప్రాంతాలలో టెర్రకోటాలో తయారు చేసిన కుడ్యచిత్రాలు రామాయణం, మహాభారతం, కృష్ణలీలల ఘట్టాల రూపంలో గుడిగోడలను అలంకరించాయి.

బెంగాల్ డెల్టాలోని మట్టి ఈ కళారూపానికి ఎంతో అనువుగా ఉండడంతో టెర్రకోటా అక్కడ సహజంగా అభివృద్ధి చెందింది.

**విశ్వరూప దర్శనం** - *ఒక కళాకారుని మనోముద్ర* అన్న ఈ ప్రదర్శనలో ఉత్తమ కళాసృజన, దృశ్యాలలో సమతూకం, సాంకేతిక నైపుణ్యం మొదలయిన లక్షణాలు గరిష్ఠ స్థాయిలో కనబడతాయి.

## అవగాహన

ఈ టెర్రకోటా రిలీఫ్ కుడ్యచిత్రం ద్వారా పరమాత్ముని దివ్యరూప వైభవ విభూతిని కళాత్మకంగా ప్రదర్శించడానికి మేము ప్రయత్నించాము. భగవద్గీత పదవ అధ్యాయంలో 19 నుండి 42వ శ్లోకాలలో వర్ణింప బడిన పరమాత్మ విశిష్ఠ లక్షణాలివి. ప్రదర్శనలోని కేంద్ర స్థానం పదకొండవ అధ్యాయంలో వర్ణంపబడిన విశ్వరూప సందర్శనం.

పరమ శివుని శిరస్సు నుండి బయలుదేరిన పవిత్ర గంగ, చిత్రంలోని అన్ని భాగాలను కలుపుతుంది. కపిల ముని ఆశ్రమం దగ్గర అది గంగాదేవిగా రూపు దాల్చుతుంది.. సముద్రునితో సంగమిస్తుంది. అక్కడే వాసుకి బ్రహ్మాండాన్ని తన తల మీద మోస్తూ నిలిచి ఉంటాడు. చిత్రం సృష్టికర్తయయిన బ్రహ్మాతో మొదలవుతుంది.

ఇక్కడ మనం పరాత్పరుని దివ్యరూపాలనూ విశ్వరూపాన్నీ అర్జునుడి కళ్ళద్వారా చూస్తాం. అంటే మనమే **అర్జునుల**వుతాం. అందుకే చిత్రంలో ఎక్కడా అర్జునుడు కనిపించడు.

ఈ చిత్రం సుమారు 90 అడుగుల పొడవుంది. 800 చదరపు అడుగుల ఈ చిత్రాన్ని తయారు చేయడానికి మాకు 10 నెలలు పట్టింది. మాకిది చెప్పరాని సంతోషాన్ని, సంతృప్తినీ ఇచ్చింది. అంతకన్నా ముఖ్యంగా **విశ్వరూప దర్శనం -** *ఒక కళాకారుని* మనోముద్ర అనే ఈ చిత్రం మతాన్నీ కళనూ ఒక చోట చేర్చాలన్న మా కృషికి లోతయిన అర్థాన్నిచ్చింది.


**కృతజ్ఞతలు/ క్రెడిట్స్**

కలకత్తా సేవాపీఠం ఆచార్యులు స్వామి బేదానంద గారికి వారి సంపూర్ణ మార్గదర్శనానికి గాను ప్రత్యేక కృతజ్ఞతలు.


**గ్రంథ సూచిక**


1. శ్రీమద్భగవద్గీత రచన**:** శ్రీరామ్‌సుఖదాస్ ( గీతా ప్రెస్ గోరఖ్‌పూర్)
2. పౌరాణిక **I & II** భాగాలు. రచన**:** అమల్ కుమార్ బందోపాధ్యాయ ( **Pharma KLM Pvt Ltd)**
3. పౌరాణిక అభిదాన కూర్పు**:** సుధీర్ చంద్ర సర్కార్ ( **M.C. Sarkar & sons Pvt Ltd)**
4. **The art of India by Calambur Siva ramamurthy ( Harry N. Abrams, Inc. Publishers, Newyork.)**
5. భగవద్గీత పాఠం, అనువాదం, అరవిందుల వ్యాఖ్యానం ( **Sri Aurobindo divine life trust,**

**Jhunjhunu)**

శ్లోకం 21 6, 16, 23, 35

ద్వాదశాదిత్యులలో నేను విష్ణువును.కాంతిమంతులలో నేను సూర్యుడను. సప్త మరుత్తులలో మరీచిని. నక్ష త్రములలో చంద్రుడను.

శ్లోకం 22 2, 7, 25

వేదములలో నేను సామవేదమును. దేవతలలో ఇంద్రుడను. ఇంద్రియములలో మనస్సును. భూతములలో అనగా జీవులలో నేను చేతనను.

శ్లోకం 23 5, 21, 32

ఏకాదశ రుద్రులలో నేను శంకరుడను. యక్షరాక్షసులలో కుబేరుడను. ఎనమండుగురు వసువులలో నేను అగ్నిని. పర్వతములలో మేరువును.

శ్లోకం 24 3, 15, 37

పురోహితులలో నన్ను అందరికన్న ముఖ్యుడయిన బృహస్పతిగా గుర్తించవలె. సేనాధిపతులలో నేను స్కందుడను. జలాశయములలో సముద్రమును.

శ్లోకం 25 10, 13

మహర్షులలో నేను భృగువును. శబ్దములలో నేను ఏకాక్షరమగు ఓంకారమును. యజ్ఞములలో మౌనముగా దివ్య నామములను జపించు జపయజ్ఞమును. కదలని వస్తువులలో నేను హిమవత్పర్వతమును.

శ్లోకం 26 4, 14, 22, 31

వృక్షములలో అశ్వత్థమును ( రావి చెట్టును). దేవర్షులలో నారదుడను, గంధర్వులలో చిత్రరథుడను, సిద్ధులలో కపిలమునిని నేనే.

శ్లోకం 27 9

అశ్వములలో నేను అమృతముతో పుట్టిన ఉచ్చైశ్రవమును. ఏనుగులలో దివ్యగజము ఐరావతమును. నరులలో నేను నాయకత్వము నెరపగల నరాధిపుడను.

శ్లోకం 28 8, 36, 38

ఆయుధములలో వజ్రాయుధమును, నేను, గోవులలో కామధేనువును. ప్రజనములలో నేను కామదేవుడను. సర్పములలో వాసుకిని.

శ్లోకం 29 17

నాగులందు నేను అనంతుడను. నీట వసించు వారిలో వరుణుడను.

పితృదేవతలయందు అర్యముడను. సంయములలో అనగా నియమ పాలనము చేయించు వారిలో యముడను.

శ్లోకం 30 19, 24

దైత్యులలో నేను ప్రహ్లాదుడను, కొలతలు వేయువారిలో కాలమును. మృగములలో సింహమునూ, పక్షులయందు గరుడుడను నేనే.

శ్లోకం 31 11, 33, 34

శుద్ధిచేయువారిలో వాయువును, ఆయుధపాణులగు యోధులలో నేను రాముడను. జలచరములలో నేను మొసలిని, నదులయందు నేను గంగను.

శ్లోకం 32 30

ఓ అర్జునా! ఈ సృష్టికి నేనే మొదలు, తుది, మధ్యమును కూడ! విద్యలయందు ఆధ్యాత్మ విద్యను. వాదించు వారికి చక్కని వాదక్రమమును.

శ్లోకం 33 1, 12

అక్షరములలో నేను అకారమును. సమాసములలో ద్వంద్వమును. నేనే అంతులేని కాలమునూ, అన్ని వేపుల ముఖములు గలిగి అందరి ఉనికికి ఆధారభూతుడగు బ్రహ్మను కూడ నేనే!

శ్లోకం 34 26, 27, 28

అన్నింటినీ హరించు మృత్యువును నేనే, ముందు రాబోవు వాటికి మూలమును నేనే. స్త్రీలక్షణములలో నేను కీర్తిని, అందమును, మాటను,జ్ఞాపక శక్తిని, జ్ఞానమును, నిలకడను, క్షమాశక్తిని అయియున్నాను.

శ్లోకం 35 29

సామ మంత్రములలో నేను బృహత్సామమును, వేదఛందములలో గాయత్రిని. మాసములలో మార్గశిరమును. ఋతువులలో వసంతమును.

శ్లోకం 36 18

నేను మోసకారుల జూదమును, తేజముగలవారి తేజమును. నేనే జయమును, కృషిని, సత్వముగలవారి సత్వమును గూడ!

XI అధ్యాయం.

పరమపురుషుని విశ్వరూప సందర్శన ఘట్టము భగవద్గీతలో బహుళ ప్రాచుర్యము గలిగినది. గొప్ప కవితాశక్తి గలది. కానీ ఆలోచసలలో మాత్రము ఇది ఎప్పుడూ పై పొరలలో ఉండేది కాదు. ఇది ఆత్మజ్ఞానమునకు ప్రతీకగా ఉద్దేశింపబడినది. అర్జునుడు కంటికి కనబడని దివ్యరూపము యొక్క మహత్వమును సజీవముగ చూడగోరి, విశ్వమునే నియంత్రించు శక్తికి ప్రతీకగానుండు ఈ రూపమును ఆహ్వానించినాడు.